నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 14, మార్చి, 2024




## రూ. 2.80 కోట్ల వ్యయంతో గ్రంథాలయ నూతన భవన నిర్మాణం

శంఖుస్థాపన చేసిన మంత్రులు తుమ్మల, పొంగులేటి



2లో..

# పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** బుధవారం రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ కూసుమంచి మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నాయకన్ గూడెం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, గట్టుసింగారం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, చేగొమ్మ గ్రామంలో 18 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, చౌటపల్లి గ్రామంలో 13 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు.

వివరాలు 2లో..

## ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలి

మంత్రులు పొంగులేటి, తుమ్మల



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో 315 మంది విద్యార్థుల నమోదు చాలా అభినందనీయమని అన్నారు. పిల్లలను తమ కుటుంబ సభ్యులుగా భావించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు. ప్రయివేటు స్కూళ్లను మరిపించే విధంగా మంచి నమోదు ఉందన్నారు.

వివరాలు 2లో..

## మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం...భట్టి



- మధిర నుంచి నిదానపురం వరకు నాలుగులైన్ల రహదారి..
- మధిర నుంచి ఆత్కూరు బీటీ రోడ్డు విస్తరణ
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన
- మధిరలో పర్యటనలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 2లో..

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2లో..

**వైర సూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా రిజర్వాయర్ ను సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు అందించేందుకు అనుసంధానం సీతారామ ప్రాజెక్టు కాలువకు 100 కోట్లు నిధులు మంజూరు చేశారు.

## నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లండి



2లో..

ఆర్జేసీ కృష్ణ తనయ దంపతులను ఆశీర్వదించిన గులాబీ బాస్

కవితకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ దంపతులు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం....!

మిర్చి లోడును తాకిన కరెంట్ తీగలు

మంటలను ఆర్పిన స్థానికులు,ఫైర్ సిబ్బంది



3లో..

## "తల్లికి వందనం"

అమ్మేగా తొలి గురువు.. తల్లి ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమం

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా తల్లికి వందనం కార్యక్రమం




3లో..

# పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు, కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతిఒక్కరి గడపకు ప్రభుత్వం చేరుస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పై విద్యార్థుల తల్లదండ్రులకు నమ్మకం కల్పించాలి

### మంత్రులు పొంగులేటి,తుమ్మల



ఎంపిడివో కార్యాలయాన్ని తరలించి, భవనాన్ని పాఠశాలకు వినియోగించడానికి చర్యలు తీసుకుంటామని, పాఠశాలకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు సమకూర్చుతామని, రాబోయే 1-2 సంవత్సరాల్లో పాఠశాల నమోదులు 500 దాటాలని అన్నారు. నియోజకవర్గంలో మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుతామని మంత్రులు అన్నారు. పదో తరగతి పరీక్షలు వ్రాయనున్న విద్యార్థులకు మంత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు మొదటిసారిగా వచ్చిన మంత్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, జద్సన్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2.80 కోట్ల వ్యయంతో గ్రంథాలయ నూతన భవన నిర్మాణం

### శంఖుస్థాపన చేసిన మంత్రులు తుమ్మల పొంగులేటి



**ఖమ్మం (సూర్య బ్యూరో) :** రూ.2.80 కోట్ల వ్యయం తో నిర్మించనున్న గ్రంధాలయ నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ,ఇది ప్రజల ప్రభుత్వం అని మీ వద్దకే ప్రజా పాలనను తీసుకొచ్చామన్నారు. ఆనాడుసోనియా గాంధీ చెప్పినట్లు ఇది పేదవాడి ప్రభుత్వం అని వారి కష్టాలు తీర్చే లా మీ ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని నిన్న కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామని,మా ప్రభుత్వం వచ్చాక మూడు నెలల్లోనే 31,000 ఉద్యోగాలు ఇచ్చామని, గత ప్రభుత్వ వైఫల్యంతో, టీ ఎస్ పీ ఎస్ ద్వారా నియమించాల్సి న 2లక్షల ఉద్యోగాలు పేరుకుపోయి వున్నాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన గ్రూప్ 1నుంచి గ్రూప్ 4 వరకు నోటిఫికేషన్ల జారీ చేశామని- మెగా డీఎస్సీ ద్వారా 11,062 ఉద్యోగాలను ప్రకటించింది ఈ ప్రభుత్వమే నన్నారు. డీఎస్సీలో 2008లో అర్హులైన వారికి గత ప్రభుత్వం మొండి చేయి చూపిందని,మేం వారందరినీ ప్రభుత్వ ఉద్యోగస్తులుగా అతి త్వరలో ఆర్డర్ ఇవ్వబోతున్నామన్నారు. ఎమ్మెల్యేను ప్రజలు తేలికగా, నేరుగా కలుసుకోవచ్చునని ముఖ్యమంత్రిని కూడా నేరుగా వెళ్లి కలవచ్చు అని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో మా పాలన అలా ఉంటుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకే దిక్కుండేది కాదని ఇక సామాన్యుల సంగతి ఏంటని ప్రశ్నించారు.అన్నా అలా కష్టం వచ్చిందని ఎవరొచ్చి కలిసినా... అండగా నిలుస్తా. మీ పెద్దదిక్కుగా ఉంటానన్నారు.ప్రజలందరి అండదండలతో కాంగ్రెస్ ప్రభుత్వం మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని స్పష్టం చేశారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది

మొదటి పేజీ తరువాయి



వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వైరా రిజర్వాయర్ను బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మార్చేందుకు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ను అనుసంధానం చేస్తామనీ అన్నారు. అనుసంధానం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 100 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు అనుసంధానంతో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు సాగునీరు త్రాగునీరు అందిస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కెనాల్ పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15 లోపే సీతారామ ప్రాజెక్టు నీళ్లను వైరా రిజర్వాయర్ లోకి అనుసంధానం చేస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు నిరం అందించడం తన చిరకాల కోరిక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాల దుర్గాప్రసాద్ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# మధిరలో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం...భట్టి





**మధిర సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం జిల్లా మధిర మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో బుధవారం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేశారు.మధిర నుంచి నిదానపురం వరకు నాలుగులైన్ల రహదారి, మధిర నుంచి ఆత్కూరు బీటీ రోడ్డు విస్తరణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. భూస్వాములకు కాకుండా సాగు చేసుకుంటున్న నిరుపేదలకు రైతు భరోసా అందాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే మొదట ఒక్క ఎకరం తో మొదలుపెట్టి మూడు ఎకరాల వరకు రైతులకు నగదు జమ చేశాం తాజాగా 4 ఎకరాల రైతులకు డబ్బులు వేయడం మొదలుపెట్టాం త్వరలోనే మిగిలిన రైతులందరికీ నగదు జమ చేస్తామన్నారు. అర్హత కలిగిన నిరుపేదలు 200 యూనిట్ల వరకు కరెంటు కాల్చుకుంటే బిల్లు కట్టాల్సిన పని లేదన్నారు. ఎవరైనా లబ్ధిదారుల పేర్లు పొరపాటున లిస్టులో రాకపోయినా బిల్లు కట్టాల్సిన పనిలేదని వారిని ఒత్తిడి చేయొద్దని మా అధికారులకు స్పష్టంగా చెప్పినట్టు భట్టి భరోసా ఇచ్చారు. లిస్టులో రాణి అర్హులు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి మీ కరెంట్ బిల్లు , తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు అందించి జీరో బిల్లు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది... చేసేదే చెబుతుంది అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాం, మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రారంభించాం. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించాం. ముందే చెప్పాం మొదలు పెట్టామన్నారు. ఇటీవలే భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర నీరు పారిజాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర క్యాబినెట్లో చాలా పవర్ ఫుల్ అని ఆయనే నెంబర్ 2 అని అన్నారు. ఎన్ఎస్పి సాగునీటి కాలువలకు చివరి ఆయకట్టు ఎర్రుపాలెం, మధిర మండలాలకు ఇప్పటివరకు జోన్ 3 నుంచి సాగు నీరు సరఫరా అవుతున్న క్రమంలో చివరి ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి ఉన్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు జోన్ 3ని జోన్ 2 లోకి మారుస్తూ అధికారికంగా ఈరోజు నుంచే ఉత్తర్వులు ఇవ్వన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంతో పాటు మధిరలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.

# నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లండి



**ఖమ్మం సూర్య బ్యూరో :** కొత్తగా పెళ్ళైన నూతన దంపతులను గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసారా ఆశీర్వదించారు. ఇటీవల వివాహం జరిగిన ఆర్జేసీ కృష్ణ కుమార్తె ధాత్రి దంపతులకు కేసీఆర్ వివాహ శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు కృష్ణ దంపతులతో పాటు నూతన వధూవరులు సైతం బుధవారం హైదరాబాద్ లోని ఆమె నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కవితకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతన వధూవరులకు కేసీఆర్ తో పాటు కవిత కూడా వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మర్యాద పూర్వకంగా ఇంటికి వచ్చిన కృష్ణతో పాటు ఆయన కుమార్తె దంపతులకు కూడా కేసీఆర్ పట్టు వస్త్రాలు పెట్టి ఘనంగా సత్కరించారు.

# సింగరేణి నుంచి వైరాకు బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి)(కారేపల్లి మార్చి13) జిల్లాలో సీతారామ ప్రాజెక్ట్ నీళ్లు వైరా రిజర్వాయర్లోకి మళ్లించేందుకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి బయలుదేరిన సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు.మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్,సొసైటీ డైరెక్టర్ హీరలాల్, ఎస్టీ సెల్ నాయకులు గోపాల్,ఎస్సీ సెల్ నాయకులు మేధారి టోనీ,యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ నాయక్, సీనియర్ నాయకులు సురేందర్ మానియర్,భీముడు, బొడా సెట్రం,కిలారి అప్పారావు,జాని,బాబూ,వినోద్,నవీన్, రవీందర్, భగవాన్ దాస్,మరియు మహిళ నాయకురాలు నాగవేని,శోభా రాణి,గుగులోత పద్మ,అభిమానులూ పాల్గొన్నారు.

# 57వ డివిజన్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



నగరం లోని 57 వ డివిజన్ లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ ఎండి రఫీదా ముస్తఫా ఆధ్వర్యంలో డివిజన్ లో కళ్యాణి లక్ష్మి చెక్ ల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇదిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసే దిశగా కృషి చేస్తుందని దీనిలో భాగంగానే 57వ డివిజన్లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు.పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వానికి మెండుగా ఉందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లొ సీనియర్ న్యాయవాది కాటమనేని రమేష్ డివిజన్ అధ్యక్షులు దేవెళ్ల ప్రసాద్ డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్ వైస్ ప్రెసిడెంట్ సుభాని మౌలాలి, స్రవంత్ జొన్నలగడ్డ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి తెలుగు మహిళా కవియిత్రి మొల్లమాంబ జయంతి

## -మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమంలో అన్నదానం



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

తొలి తెలుగు మహిళా కవియిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా దరిపల్లి వీర బాబు ఆధ్వర్యంలో ఖమ్మం లోని మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమం నందు కుమ్మరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలో సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా మొల్లమాంబ రాశారని, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిలివేరు జనార్ధన్, రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు, దునుకు వేలాద్రి, దరిపెల్లి శ్రీనివాస్, కుదురుపాక నరసయ్య, కుడారపు సూరిబాబు, కొత్తపల్లి చలపతిరావు, తీగుళ్ల వెంకటరమణ, తొర్లికొండ నరసింహారావు, గుడిమెట్ల రజిత, దరిపల్లి చంద్రశేఖర్, మొగిలిచర్ల సైదులు, ఖమ్మంపాటి రమేష్, మొగిలిచర్ల వెంకటేష్, మల్లికార్జున్, తిగుళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

# వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంను సహించేంది లేదు

**-వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉంటారు**

**-24 గంటలు వైద్య సేవలు అందిస్తారు**

**-జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డీసీహెచ్ఎస్) డాక్టర్.బీ.వెంకటేశ్వర్లు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో వైద్య విధాన పరిషత్ హస్పిటల్స్ లో వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డీసీహెచ్ ఎస్) డాక్టర్.బీ.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండల కేంద్రంలోని సీహెచ్సీ ని బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను తనిఖీ చేశారు. వైద్యులకు,సిబ్బంది కి పలు సూచనలు,సలహాలు అందించారు. అనంతరం ఆపరేషన్ థియేటర్ నుప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...ఇక నుంచి అన్ని వైద్య సేవలు ప్రభుత్వ హస్పిటల్స్ లో అందుతున్నాయని అన్నారు.24 గంటలు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు.ప్రతీ ఒక్కరూ హెడ్ క్వార్టర్స్ లో ఉండాలని అన్నారు.గర్భిణీలు,బాలింతలకు ప్రతీ రోజు





పరీక్షలు చేయనున్నటు తెలిపారు. సాధ్యమైనంతవరకు సాధారణ కానుకలు చేయడం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి,జిల్లా కలెక్టర్ గౌతమ్ లు ఆదేశాల మేరకు మరిన్ని వైద్య సేవలు అందించేందుకు తీవ్రంగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. డ్యూటీలో ఉన్న వైద్యులు సిబ్బంది పేర్లను నోటీసు బోర్డులపై ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 108 వాహనం ను ప్రత్యేకంగా ఇక్కడే ఉంచన ున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రైవేటు వాహనం వినియోగించి వచ్చిన పేషెంట్లకు రవాణా చార్జీలు కూడా అందిస్తామని అన్నారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడ కల ఆసుపత్రిగా ఆఫ్ గ్రేట్ చేసుకునేందుకు స్థానికుల సహకారం చాలా అవసరం అన్నారు. హాస్పిటల్స్ లోని వివిధ సమస్యలపై మాజీ సర్పంచి వంగవీటి నాగేశ్వరరావు,కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మంగళ,డాక్టర్ కే రాజేష్,డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ రాజశేఖర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మకు వందనం....

**-అమ్మేగా తొలి గురువు..**

**తల్లి ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమం**

**-శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా తల్లికి వందనం కార్యక్రమం**

**మధిర : సూర్య (మేజర్ న్యూస్)**

"మాతృదేవోభవ.. పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ.. అంటూ తల్లితండ్రుల గొప్పతనాన్ని తెలియచెప్పే ఈ నానుడి భారతీయ సంస్కృతి మూలాల్లో ఒకటి" అమ్మను మించి దైవమున్నదా%ొా% ఆత్మను మించి అర్థమున్నదా.. అందరినీ కనే శక్తి అమ్మ ఒక్కటే.. అవతార పురుషుడైనా అమ్మకు కొడుకే.."20వ శతాబ్దం సినిమాలోని గీతం తల్లి గొప్పతనానికి ప్రతీక. ఆ గొప్పదనపు మాధుర్యాన్ని పిల్లలకు అందించాలని, దీనిని అందిపుచ్చుకొని భవిష్యత్తులో వారు ఉన్నతంగా ఎదుగుతననేది నిజం.బుధవారం మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో తల్లికి వందనం అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని వారి పిల్లలకు ఆశీస్సులు అందజేశారు, ఈ కార్యక్రమంను ఉద్దేశించి స్కూల్ కరస్పాండెంట్ %ూ% ప్రిన్సిపల్ బి. అంజన బాబు మాట్లాడుతూ.... నేటి సమాజంలో మానవతా విలువలు కనుమరుగవుతున్న తరుణంలో పాఠశాల దశ నుండే విద్యార్థులకు ఆప్యాయత, అనురాగం, విలువల






పై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు, స్కూల్ డైరెక్టర్ చందు మాట్లాడుతూ స్కూల్ స్థాపించిన నాటి నుండి ఎంబీసీ కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని, దాని వల్ల మా స్కూల్ లో చదివిన విద్యార్థులు ఇంటర్ ఆ పై చదువుల లో బాగా రాణిస్తున్నారని తెలిపారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం....!

**-మిర్చి లోడును తాకిన కరెంట్ తీగలు**

**-మంటలను అర్పిన స్థానికులు,ఫైర్ సిబ్బంది**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మిర్చి లారీకి ఆకస్మాతుగా కరెంట్ తీగలు తాకాయి. అంతే మిర్చి ని మంటలు అంటుకున్నాయి. స్థానికులు,ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.లేని పక్షంలో మిర్చి తో పాటు లారీ తగలబడే ప్రమాదం ఉంది. మంటలు ఆర్పివేయటంతో సెంటర్ లోని ప్రజలు, ప్రయాణీకులు ఊపిరిపీల్చు కున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా,కోదాడ నుంచి మిర్చి లారీ బుధవారం ఖమ్మం వెళుతుంది. నేలకొండపల్లి సెంటర్ కు రాగానే... విద్యుత్ తీగలు మిర్చి లోడు ను తాకాయి, అంతే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. డ్రైవర్



చాకచాక్యంగా లారీ నిలిపివేయటంతో స్థానికులు గమనించి చుట్టు పక్కల నుంచి బకెట్ల ద్వారా నీటిని తీసుకొచ్చి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు.అదే విదంగా సమాచారం అందుకున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది ఫైర్ ఇంజన్ ను తీసుకొచ్చారు.మంటలను పూర్తిగా ఆర్పేశారు. సకాలంలో స్పందించడం వలన పెను ప్రమాదం తప్పిందని పలువురు ఊపిరి పీల్చుకున్నారు. లారీని కరెంటు తీగల తాకడంతో పట్టణంలోని ఓ పక్క విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. సిబ్బంది యుద్ధ ప్రాతి పధికన చర్యలు చేపట్టారు.

# దూదేకులలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

-దూదేకులం ను ప్రభుత్వం ఆదుకోవాలి

- విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)



దూదేకుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర నూర్ బాషా దూదేకుల (బి.సి) ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో 18 లక్షల జనాభా కలిగిన దూదేకుల కులాలకు ఇందిరమ్మ రాజ్యంలో తగిన గుర్తింపు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. 16కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం మాదేకులను కూడా బిసిలుగా పరిగణించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో కార్పొరేషన్ను ఏర్పాటు చేశారు కాని తెలంగాణలో మాత్రం ఏర్పాటు చేయకపోవడం బాధకరమని అన్నారు. గత ప్రభుత్వానికి అనేక సార్లు విన్నవించినా పట్టించుకోలేదని తమ సమస్యలు పరిశీలించాలని విజ్ఞప్తి చేసినా ఏనాడు కూడా గత ప్రభుత్వం చెవిన పెట్టలేదని ఆవేదన వ్యక్తంచేశారు.. దూదేకుల ముస్లిం మైనార్టీలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం మారాలని ఆదిశగానే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు తమ ఓటు అనుకూలంగా పడ్డాయని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో న్యాయం జరుగుతుందని భరోసాతో వేడుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి దూదేకుల కులకు కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రహీమ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దానివేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు షకీనాబీ, జిల్లా అధ్యక్షులు రహీమ్బాషా, నగర అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా సభ్యులు లాల్ సా బ్ సాహెబ్ హుస్సేన్, సిద్దిక్బాషా, మదర్షి తదితరులు పాల్గొన్నారు.

# 6సంవత్సరాల్లో ఏడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడు

-ఖచ్చితంగా సివిల్స్ ఉద్యోగం సాధిస్తా, -ఉద్యోగాల సాధికుడు భూక్యా గాంధీ

-పేదలకు,నిరుద్యోగులకు సేవ చేయడమే లక్ష్యం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్





ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గగనమైన ఈ రోజుల్లో,ఒకటి కాదు రెండు కాదు ఆరు సంవత్సరాల్లో ఏకంగా ఏడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తన సత్తా చాటాడు ఆ యువకుడు.నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామానికి చెందిన మధ్యతరగతి సాధారణ రైతు అయినా భూక్య నాగేశ్వరరావు,బాలమ్మ యొక్క ప్రథమ పుత్రుడు భూక్యా గాంధీ ఏకంగా ఏడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు.అంతటితోనే తన ప్రయత్నాలు ఆపకుండా రాబోయే గ్రూప్స్ మరియు సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతూ కచ్చితంగా సివిల్స్ సాధిస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఏడు ఉద్యోగాలు సాధించిన భూక్యా గాంధీ మాట్లాడుతూ ఐఏఎస్ సాధించడమే జీవిత లక్ష్యం.అని వెల్లడించారు.ఇందుకోసం గ్రూప్స్ తో పాటు సివిల్స్ కి కూడా ప్రిపేర్అవుతున్నట్లు తెలియజేశారు.ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే మిగిలి ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుకుంటున్నానని చెప్పారు.నా చదువులకు,ఇన్ని ఉద్యోగాలు సాధించడానికి నా తల్లిదండ్రులు,తమ్ముడు స్నేహా ఎంతగానో ప్రోత్సహించి ముందుకు నడిపించారని వెల్లడించారు.రాబోయే రోజుల్లో నిరుద్యోగులను వారిని ఉద్యోగాలు సాధించే విధంగా కొన్ని మెలకువలు నేర్పుతాను.. అవసరమైతే కొంతమంది నిరుద్యోగులను నా సొంత ఖర్చులతో పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తానని చెప్పారు.అలాగే నేను కూడా పేద కుటుంబం నుంచే వచ్చాను కాబట్టి,వారి యొక్క బాధలు తెలుసునని కచ్చితంగా పేదలకు సాయం చేస్తానని వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మున్నూరుకాపు సంఘం పాలాభిషేకం

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మార్చి13 ) సింగరేణిలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు.టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల ఆధ్వర్యంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయటాన్ని హర్షిస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుతో స్వయం ఉపాధితో అభివృద్ధికి బాటలు పడనున్నాయన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్,ఎంపీ రేణుకాచౌదరి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు గమిడి నరసింహారావు,ముత్యాల సురేష్, అడపా పుల్లారావు,తెల్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు,అడప పుల్లారావు, కంచి రమేష్,నూకల నగేష్, బండి శ్రీనివాసరావు,బండి వెంకన్న,వాకాటి సురేష్,నర్సింగ్ అశోక్,ఆది సతీష్, నూకల శ్రీధర్, కేతిమల్ల పృథ్వీరాజ్,కందుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల నియామకం కొరకు డి.ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.డిఎస్సీ పోటీ పరీక్షల కు ప్రిపేర్ అయ్యే వారికి టి.ఎస్ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం(ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు డి.ఎస్సీ కి శిక్షణ ఇవ్వనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన డి.ఎడ్, బి.ఇడి. పూర్తిచేసిన నిరుద్యోగ అభ్యర్థులు, టెట్ పరీక్ష ఉత్తీర్ణులైన వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత గల 100 మంది నిరుద్యోగ అభ్యర్థులకు రెండు నెలల ఉచిత రెసిడెన్షియల్ పద్దతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు టీఎస్ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ లో ఆన్లైన్ పద్దతిలో నేటి నుండి ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

# కేంద్ర సాయుధ బలగాలతో కవాతు

- పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ముందస్తు హెచ్చరికలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....







పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కేంద్ర సాయుధ బలగాలు, మిలటరీ బల గాలతో కవాతు నిర్వహించారు. రాబో వు పార్లమెంటు ఎలక్షన్ సజావుగా నిర్వహించేందుకు ఎటు వంటి అవాంఛ నీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విఎం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై కే వెంకటేష్ ఆధ్వర్యంలో సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించి రామచంద్రరావు బంజర్ గ్రామంలో కేంద్ర సాయుధ, పారా మిలటరీ బలగాలు, పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించి ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.

# నేటి నుంచి ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి 13)మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కు సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీలో భాగంగా 01 .04.2022 నుండి 31.03 .2023 వరకు జరిగిన పనులకు సంబంధించి ,గురువారం నుండి గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించడం,జరుగుతుంది.అదుకను సమన్వయ సమావేశాన్ని సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పి, డిఆర్పిలు వారు పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించడం జరిగినది.ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగాఏపీవో ఎంపిపి,మాలోతు శకుంతల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన భద్రాద్రి ప్రజలకు నిరాశమిగిలింది

**- ఇందిరమ్మ ఇండ్ల పథకం భద్రాద్రి రాముడి సన్నిధిలో ప్రారంభించడం శుభ పరిణామమే..**
**-ఆంధ్రాలో వీలీనమైన ఐదు పంచాయతీల పై అసెంబ్లీలో తీర్మానం చేయాలి..**
**-పోలవరం బ్యాక్ వాటర్ తో ముంపు సమస్య, కరకట్ట పనులపై శాశ్వతమైన పరిష్కారం చూపించాలి...**
**-అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల విజ్ఞప్తి**




భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–ఇందిరమ్మ ఇండ్ల పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి రాముడు సన్నిధిలో ప్రారంభించడం శుభ పరిణామమే కానీ, భద్రాచలం అభివృద్ధి పట్ల శ్రీరామనవమి నాటికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒక నిర్దిష్ట మైన ప్రకటన చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం వస్తున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణాభివృద్ధి, సమస్యలపై నిర్దిష్టమైన ప్రకటన చేస్తారని భద్రాద్రి ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూసిన భద్రాచలం ప్రజలకు నిరాశ మిగిలిందని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పేర్కొన్నాయి. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో గల సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అఖిల పక్షం తరుపున సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాముని సన్నిధిలో ప్రకటించడం శుభ పరిణామమని ఆయన అన్నారు. భద్రాచలం నియోజకవర్గం సమస్యలతో పాటు భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలు కరకట్ట, ఐదు గ్రామ పంచాయతీలు, శ్రీరాముడి ఆలయం అభివృద్ధి, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయడం తదితర ప్రధాన అంశాలపై నిర్దిష్టంగా ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం పట్ల ప్రజలలో నిరాశ మిగిలిందని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలో గోదావరి వరదల సందర్భంగా భద్రాచలం ప్రాంత ప్రజలు ముంపుకు గురై నష్టపోవడమే కాకుండా మానసికంగా ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. పోలవరం బ్యాక్‌వాటర్ వలన నిర్వాసితులుగా మారే ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న కరకట్టను బలోపేతం చేయాలని, కరకట్టకు ఇరువైపులా చెట్లు పెరిగి నెర్రలు బారాయని, కరకట్ట బలోపేతం చేసి నెర్రలు సరిచేసి, రిపేర్లు చేయాలని అలాగే కరకట్టకు ఆరు స్లూయిజ్‌లకు మరమ్మతులు చేసి పెద్ద మోటర్లు ఏర్పాటుచేసి పట్టణం కాలనీలలోకి వరద నీరు రాకుండా చర్యలు చేపట్టి పట్టణ ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రాచలంలో కలిసి ఉన్న 5గ్రామపంచాయతీలను రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రాలో వీలీనం చేయడంతో భద్రాచలం అభివృద్ధి జరగకుండా ఆగిపోయిందన్నారు. కనుక 5 గ్రామపంచాయతీలను తెలంగాణాలో కలపడం కోసం అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి, కేంద్ర బిజెపి ద్వారా ఆర్డినెన్స్ తీసుకురావాలని, అందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రాముని ఆలయం అభివృద్ధికి, సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కోరారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ మూడు రాష్ట్రాలకు కేంద్రంగా ఉందని కనుక నిరంతరం రోగులతో హాస్పిటల్ రద్దగా ఉంటుందని, డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడంతో వైద్యానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని, తక్షణమే సిబ్బంది కొరతను కనుక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి యందు ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలకు వైద్యంకొరత లేకుండ ప్రభుత్వము చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్, సిపిఎం జిల్లా నాయకులు బాల నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసరావు, ప్రజా పందా మాస్ లైన్ నాయకులు కెచ్చెల కల్పన, టిఆర్ఎస్ పార్టీ అరకెళ్ల తిరుపతిరావు, మాల మహానాడు నాయకులు దాసరి శేఖర్ సిపిఐ శివాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ పద్ధతిలో నాటు కోళ్ల పెంపకం

**- యువకున్ని అభినందించిన ఐటిడిఐ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్..**





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ఇంటి పట్టున ఖాళీగా ఉండకుండా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని తాను ఉపాధి పొదుతు ,పదిమందికి ఉపాధి కల్పించి వారి కుటుంబానికి కూడ చేయూత ను అందించడం గొప్ప మనస్సు వ్యక్తి అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. బుధవారం మణుగూరు మండలంలోని కొత్త కొండాపురం గ్రామానికి చెందిన నిరుద్యోగ గిరిజన యువకుడు కోడి నాగరాజు గిరిజన యువకుడు మిత్రుల సహాయముతో రూ 16 లక్షల వ్యయంతో సొంతంగా నిర్మించుకున్న సేంద్రీయ పద్ధతులతో నాటు కోళ్ల పెంపక కోళ్ల ఫారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూడకుండా స్వశక్తితో తన కాళ్లపై తాను నిలబడి సొంతంగా వ్యాపారం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం కొరకు మిత్రులు అండదండలతో సొంతంగా సేంద్రియ పద్ధతులతో నాటు కోళ్ల పెంపకం , పండ్లు ,కూరగాయలు పండించి వాటిని అమ్మి ఆర్థికంగా అభివృద్ధి చెందడం శుభపరిణామని గ్రామస్తులు కూడా ఇతనిని స్ఫూర్తిగా తీసుకొని మీకు నచ్చిన చిన్న తరహా పరిశ్రమలను స్థాపించుకొని జీవనోపాధి పొందాలని ఆయన చూచించారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో హరితహారంలో భాగంగా మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అలాగే ఎక్కువ శాతం గిరిజనులే ఉన్నందున ఇప్పపువ్వు సంబంధించిన మొక్కలను నాటి ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కుటుంబాలను పోషించుకోవాలని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి ,విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ ,సబ్ ఇంజనీర్ లారెన్స్, పిసా చట్టం కోఆర్డినేటర్ అనిల్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పనులు పూర్తి కాకుండ అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**-భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ఐటీడీఏ నివాస గృహాల సముదాయాలలో అసంపూర్తిగా ఉన్న గృహాల పనులు వేగవంతం చేసి త్వరితగతిన రిపేర్లు చేయించి, గృహ నిర్మాణం పనులు పూర్తిచేసి సిబ్బందికి ఉపయోగించుకునే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. బుధవారం ఐటీడీఏ ప్రాంగణంలోని అసంపూర్తిగా ఉన్ననివాస గృహాలలో జరుగుతున్న పనులను పరిశీలించి గృహాలు పనులు ఎంతవరకు జరిగాయని సంబంధిత సిబ్బందిని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు ఇస్తూ ఎంతో వ్యయంతో నివాస గృహాలు ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేయడంతో అవి దేనికి పనికి రాకుండా పోతున్నాయని వాటిని రిపేరు చేయించి సిబ్బందికి కేటాయించాలని పనులు ప్రారంభించినందున వాటిని సాధ్యమైనంత తొందరగా పూర్తిస్థాయిలో ఇండ్లను తయారు చేయాలన్నారు. అలాగే ఐటీడీఏ కార్యాలయం పైన ఉన్న అసంపూర్తిగా ఉన్న భవనాల పనులు ప్రారంభించి నందున తొందరగా పూర్తి అయ్యేవిధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవనాలు ఉపయోగంలోకి తీసుకొని రావాలని ఆదేశించారు. చిన్న పిల్లలకు ఆటవీడుపుగా గతంలో ఏర్పాటు చేసిన ఆట స్థలాలను మెరుగుపరిచి, పిల్లలకు సౌకర్యంగా ఉండేలా చూడాలని ఐటీడీఏ పరిసరాలను ప్రతిరోజు శుభ్రం చేయించి, కార్యాలయానికి వచ్చే ప్రజలకు సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ దేవిడ్ రాజ్, డిటిఆర్ ఓఎఫ్ ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వలస ఆదివాసి గ్రామాల్లో సమస్యలు తెలియజేయండి

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని 23 గ్రామపంచాయతీలలో 7 వలస ఆదివాసి గ్రామాలు ఉన్నాయని ఆ గ్రామాలను సైతం స్థానిక సెక్రటరీలతో కలిసి సందర్శించామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. బుధవారం పినపాక మండలం జానంపేట పంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్, టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఉమేష్ చంద్ర నగర్ వలస ఆదివాసి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ రెండు గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని తెలపడంతో పూర్తిస్థాయిలో తాగునీరు అందించే ప్రయత్నం చేశామని తెలిపారు. ఉమేష్ చంద్ర నగర్ లో ట్యాంక్ ఏర్పాటు చేసి ఇంటింటికి నీరు అందించేలా చూసామన్నారు. అలాగే సుందరయ్య నగర్ లో సైతం తాగునీటి సమస్యను తీర్చామన్నారు. మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో తాగు నుండి సమస్య ఉందని తెలిసిన వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ గల బోరు బాగు చేయించి నీరు అందించే ప్రయత్నం చేశామన్నారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో పర్యటించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు అందడం లేదని గ్రామస్తులు తెలపడంతో అక్కడ గల ట్యాంక్ ను స్వయంగా పరిశీలించారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో రోడ్డుకు ఇరువైపులా 20 అడుగుల మేర మార్కింగ్ చేశామని రోడ్డు కొలతలు దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని తెలియజేశారు. పండ్ల దుకాణదారులకు షెడ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే దరఖాస్తు రూపంలో అందజేస్తే తన పరిధిలో ఉంటే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెక్రటరీ జైపాల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు కాంగ్రెస్ పార్టీ కొండంత అండ

**– కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసేన ఎమ్మెల్యే పాయం**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – పేదలకు కాంగ్రెస్ పార్టీ కొండంత అండగా ఉంటుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పినపాక మండల కేంద్రం లో గల రైతు వేదికలో 36 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ బిడ్డలకు పెద్దన్నగా మారి సిఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ కొండంత అండగా నిలుస్తున్నాడన్నారు. పేదల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారన్నారని, నూతన ఆలోచనలతో ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందిరమ్మ ఇల్లులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్య నారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనాథం, స్పెషల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి**




అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లో గల హైస్కూల్‌లో గల 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా జరిగింది. ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిధిగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని 10 వ తరగతి విద్యార్థుల కు పరీక్షలు సమయం లో పాటించవలసిన విధానాల గురించి పలు సూచనలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు విద్యార్థిని దండిచాలంటే భయపడాల్సి వస్తుందని, విద్యార్థి వచ్చి ఇంటి దగ్గర టీచర్ నన్ను కొట్టారు అని చెప్పగానే ఎందుకు కొట్టరో కనీసం తెలుసుకోకుండా పాఠశాలకు వెళ్ళి టీచర్ తో గొడవ పడడం చేస్తున్నారని కావున విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు మిమ్మల్ని కొట్టారు అంటే అది మీ మంచికే అని మరో సారి అటువంటి తప్పు చేయకుండా ఉండాలని మిమ్మల్ని కొడతారు కానీ మీరంటే కోపంతో కాదు దానిని మీరు అర్థం చేసుకొని ఉపాధ్యాయులకు సహకరిస్తూ మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానానికి చేరాలని విద్యార్థులను కోరారు. అలాగే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 10/10 మార్కులు సాధించిన వారికి మంచి బహుమతులు అందజేస్తానని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకయ్య, పి.హరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు, నరసింహారావు, బాలస్వామి, కొండలరావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెరిక కుల కార్పొరేషన్‌ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం

**- కాంగ్రెస్ పార్టీ తీసుకున్న చారిత్రక నిర్ణయం..**
**-కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని మరోసారి నిరూపణ అయింది..**
**-టిపిసిసి సభ్యులు,పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్...**



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు పెరిక కుల (పుర గిరి క్షత్రియ) కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ ఆమోద తెలపడం తెలంగాణ పెరికకుల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన చారిత్రక నిర్ణయం అని టిపిసిసి సభ్యులు పెరికకుల కార్పొరేషన్ ఏర్పాటు సమితి ఉపాధ్యక్షులు బుడగం శ్రీనివాస్ అన్నారు. గత10ఏండ్లు తెలంగాణ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పెరికకుల ప్రజల అభ్యున్నతి కోసం ఏనాడూ కూడా ఆలోచన చేయలేదని, పెరికకుల ప్రజల సమస్యలు తీర్చేందుకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రముఖ విద్యావేత్త కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగ రాష్ట్ర చైర్మన్ మత్తినేని వీరయ్య అధ్యక్షులుగా, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి ఏర్పాటు కోసం ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యము తెలంగాణలో ఏర్పాటు కావడంతోనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెరికకుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని మరోమారు నిరూపణ అయిందన్నారు. పెరికకుల ప్రజల ప్రయోజనాల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు, ధన్యవాదాలు పెరిక కుల సంఘం తరపున బుడగం శ్రీనివాస్ తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్యవైశ్యుల సహాయం

అశ్వారావుపేట టౌన్, (మేజర్‌న్యూస్)– అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి బుధవారం అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలోసహాయం చేశారు. మేజర్ పంచాయతీ పరిధిలోని మెరుపు కాలనీకి చెందిన పోలయ్య పూరిళ్ళు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయారు. వీరిని ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు దుస్తులు, వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు జల్లిపల్లి లోకనాథ్ గుప్త, బోగవల్లి రాంబాబు, శీమకుర్తి సుబ్బారావు, దూపకుంట శ్రీనివాసరావు, కంచర్ల సత్తిబాబు, చీమకుర్తి సతీష్, సత్యవరపు బాలగంగాధర్, వేముల పవన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీ ప్రతినిధులతో రివ్యూ



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ), అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి వేణుగోపాల్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు మీ వంతు సహకారాలు అందించడం వల్లనే మన నియోజకవర్గంలో 87శాతం ఓట్లు పోలింగ్ అయినాయని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా మీ వంతు సహకారాలు అందించినట్లయితే ఈసారి 90 శాతం ఓట్లు పోలింగ్ కావాలని అన్నారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు పొందే విధంగా అవగాహన కల్పించాలని, ఏమైనా సవరణలు ఉన్నచో ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు చెన్నకేశవరావు, కట్రం స్వామి దొర, సయ్యద్ సలీం, సంపూర్ణ, చంద్రశేఖర్, కల్లన్నతో పాటు తహశీల్దార్ కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో పర్యటించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన టేకులపల్లి మండలంలో బుధవారం పర్యటించారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, గొల్లపల్లి గ్రామపంచాయతీలో గల తెలంగాణకు హరితహారం నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొక్కలు రాని బ్యాగ్ లలో వేరే రకం గింజలు నాటాలని, షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయించాలని ఆదేశించారు. గొల్లపల్లి పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రావు, ఏపీవో కాలింగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శులు శ్వేత, పవిత్ర, ఉమా మహేష్, టి ఏ దనలక్ష్మీ బీముడు,ఎఫ్ ఏ లకాన్, బాలాజీ లు పాల్గొన్నారు.

## ఏకలవ్య ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లి మండలం ఏకలవ్య మోడల్ రెసిడెన్సీయల్ పాఠశాల లో 2024–25 విద్యా సవంత్సరానికి ఆరవ తరగతి ప్రవేశం కోసం ఈ నెల 22 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని టేకులపల్లి ప్రిన్సిపాల్ భద్రయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సారపాక పంచాయతీ కార్యాలయ సామాగ్రికి టెండర్ల ఆహ్వానం

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని సారపాక పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణకు అవసరమైన సామాగ్రితో పాటు ఇతర విడి పరికరాలకు సంబంధించి ఈనెల 25న టెండర్లను ఆహ్వానించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి కంది మహేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్లు వేయడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాల కోసం పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## మాజీ సర్పంచును పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, సూర్య( మేజర్ న్యూస్) – మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యంను బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఉమ్మడి పంచాయతీగా ఉన్న సమయంలో మోరంపల్లిబంజర్ పంచాయతీకి మూడుసార్లు సర్పంచుగా పాలించి పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సూర్యంకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మోరంపల్లిబంజర్ ఉపసర్పంచ్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామకొండారెడ్డి, పేరం చిన్నపరెడ్డి, యారం కృష్ణారెడ్డి, చారి, పుల్లారెడ్డి, పవన్, నాగేంద్ర, బాబు, యన్నం వెంకటేశ్వర్లు, చిన్నబాబు, ఆదిరెడ్డి, సీపీఐ నాయకులు సీతారామిరెడ్డి, సుబ్బారెడ్డి, సీపీఎం నాయకులు దామోదర్రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజావసరాల అనుగుణంగా అభివృద్ధి పనులు

- పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.95కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు








కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజల అవసరాలు అనుగుణంగా కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని15వార్డుల్లో రూ 4.95కోట్ల డిఎంఎఫ్, 14వ ఆర్థికససంఘం, పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, బస్సు షెల్టర్, పార్కు, టెన్నిస్ కోర్ట్, కల్వర్టులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో దశలవారీగా నిధులు మంజూరి చేయించుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిపోయిన పనులకు నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత పరిస్కారమార్గాను అన్వేషిస్తున్నట్లు, త్వరలో ఈ సమస్యకు పరిస్కారం లభిస్తుందన్నారు. అర్హులైన పేదలకు పాతకొత్తగూడెంలో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తికి కృషి చేస్తానన్నారు. జిల్లా కేంద్రం ఆదర్శంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించి అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. వార్డు కౌన్సిలర్లు తమ ప్రాంత సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసిల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, అనిల్, స్థానిక నాయకులు సలిగంటి శ్రీనివాస్, ఫహీం, జహీర్, అజీజ్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు వివిధ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని, కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి రూ.600 వేతనం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ శివారులో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు టెంటు లేదని, పనుల సమయంలో అందించాల్సిన గడ్డపార, పార ఆటోచార్జీలు, ఇతర సదుపాయాలు అందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీకి రోజుకు రూ.272 ప్రభుత్వం అందించాల్సి ఉండగా రూ.100 నుంచి రూ.150 మాత్రమే కూలీ పడుతుందన్నారు. కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించడంతో పాటు రూ.600 వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి ఉమ, పుట్టి పుల్లయ్య, ఆదెమ్మ, రామకృష్ణ, లక్ష్మినారాయణ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్యులు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఆర్యవైశ్య సమాజానికి కార్పొరేషన్ ఏర్పాటుపై తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోమండల ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమొల రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య అధ్యక్షులు దోసపాటి శంకర్రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో పేద వైశ్యులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులలో ఎంతోమంది వెనుకబడిన వారు ఉన్నారని వారికి ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు సామాజికంగా రాజకీయంగా ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేయటం ఎంతో హర్షనీయమని, గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్యవైశ్యులు పోరాడుతూనే ఉన్నా కానీ గత ప్రభుత్వం ఏనాడు ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప ఆర్థికంగా బలోపేతం చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 95 రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యులు జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, దారా ప్రదీప్ ప్రవీణ్, కేశెట్టి ముక్తేశ్వరావు, గొళ్ళ పుల్లారావు, చిట్లూరి రవి, ఆర్యవైశ్య మహిళామణులు గొళ్ళ రేణుకా, వనమా రజిని, సంక ధనలక్ష్మి, పసుమర్తి నాగమణి, గోళ్ళ సంగీత, కంచర్ల నాగలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లీంల పట్ల కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

-మైనారిటీ జిల్లా అద్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణలో ముస్లీం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించటం దురదృష్టకరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముస్లీంలకు విద్యా, ఉపాది రంగాల్లో 4 శాతం రిజర్వేషన్లు సుప్రీం కోర్టు పరిధిలో వుండి అమలవుతున్న రిజర్వేషన్లు ఏ విధంగా రద్దు చేస్తారని ప్రశ్నించారు. దేశ అత్యున్నత్త న్యాయ స్థానంలో కేసు నడుస్తుండగా కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి చట్టాలను గౌరవించకుండా రద్దు చేస్తామనడం కోర్టు ఉల్లంఘన కిందకు వస్తుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హిందూ-ముస్లీంల మధ్య వివాదాలు సృష్టించి లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతోందని హెచ్చరించారు. గత పదేండ్ల బీజేపీ పాలనలో ముస్లీంలనే లక్ష్యంగా చేసుకుని త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, బాబ్రీ మసీదు కూల్చివేత, సీఏఏ వంటి చట్టాలు తీసుకురావటంతో పాటు, కేంద్ర మైనారిటీ ఉపకార వేతనాలు, మౌలానా అబుల్ కలాం నేషనల్ ఫెలో షిప్‌లను రద్దు చేసి ముస్లీంలను విద్యాపరంగా అణగద్రొక్కాలని చూస్తున్న కేంద్ర వైఖరిని ముస్లిం సమాజంతో పాటు యావత్ భారత ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు ఎన్నికలలో తగిన గుణపాఠం తప్పదని అన్నారు.

## గ్రామపంచాయతీలో అవినీతిపై డిఆర్డిప ఏపీడీకి వినతి పత్రం అందజేసిన గ్రామ ప్రజలు.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో 2022-23 సంవత్సరంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక లో భాగంగా అశ్వాపురం మండల ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్.డిఏ ఏపిడి హాజరయ్యారు. ఈ తనిఖీల్లో భాగంగా మల్లెల మడుగు గ్రామపంచాయతీలో లక్షల రూపాయల మేరకు అవకతవకలు జరిగినట్లు సామాజిక తనిఖీలో నిర్ధారించారు. ఈ పంచాయతీ పై వారం రోజుల్లో జిల్లా బృందం తోటి రీ సర్వే చేయించి అవినీతికి పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, అవకతవకలు జరిగిన నిధులపై రికవరీ చేపిస్తామని ఆయన తెలియజేశారు. 2018 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు ఈ మధ్యకాలంలో మల్లెల మడుగు పంచాయతీ లో జరిగిన అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ జరిపించాలని మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ ఏ.పీ.డి కి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాగం మల్లయ్య, కమటం వీరన్న, దీపంగి వెంకటరమణ, చావా శ్రీనివాస్, సామకూరి వెంకన్న బచ్చు వెంకటరమణ, గుర్రం చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ భూమి పూజ కార్యక్రమం

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్



ములకలపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని పొగళ్లపల్లి గ్రామంలో ఐటిడిఏ ద్వారా మంజూరైన రూ 10లక్షల సిసి రోడ్ కు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వం లో మండలం లో మారుమూల గ్రామల అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా ఎన్నికల హామిలో ఒకటైన ఇందిరమ్మ ఇల్లు పథకాన్నిముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భద్రాచలం సభలో ప్రారంభించడం పట్ల ప్రజలందరూ సంతోష పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, ఎంపిఓ, పొగళ్లపల్లి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం,ఎంపీటీసీ కోడుమూరి పుల్లారావు, అశ్వారావుపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, కొమ్మరాజు శ్రీనివాస్, గొల్లమూడి రమేష్, నాయకు గ్రామపెద్దలు తధితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులదే





**–జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) – విద్యార్థులను సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమష్టి బాధ్యత వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి సూచించారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులలో పరీక్షల ఒత్తిడిని అధిగమించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ పిల్లలు పరీక్షలను ఒత్తిడితో కాకుండా సంతోషంగా రాయాలని, పరీక్షా ఫలితాలే జీవితం కాదని ఎంతో జీవితం ముందుందని, దీన్ని గుర్తించి పిల్లలని వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు.జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరీక్ష పే చర్చ కార్యక్రమం లోనీ పిల్లలకు అవసరమైన పరీక్షా మంత్రాలను, అలాగే పిల్లలపై వచ్చిన ఒత్తిడి ని తగ్గించడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన చర్యలను సబ్జెక్టు నిపుణులు అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ.నాగరాజ శేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు విపులంగా వివరించారు.పిల్లలు పరీక్షలను పండుగ వాతావరణంలో రాయాలని, పరీక్షలు కేవలం ప్రస్తుత పఠనా శక్తిని మాత్రమే పరీక్షిస్తాయని జీవితాన్ని కాదని, చిరునవ్వుతో పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించి అదే చిరునవ్వుతో ప్రశ్నలకు జవాబులు రాసి చిరునవ్వుతో బయటకు రావాలని, పిల్లలు పరీక్షలను ఆందోళనతో కాకుండా యోధులుగా ఎదుర్కోవాలని, తమ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి సరైన మార్గాన్ని ఎంచుకోవాలని వివరించారు.అనంతరం సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తక రచయిత ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు మంచి, చెడుల విచక్షణ జ్ఞానాన్ని తెలుసుకునే సామర్థ్యాలు అందించాలని, అలాగే పిల్లల హక్కులు కాలరాసే అధికారం ఎవరికి లేదని, యుక్త వయసు పిల్లల పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణం లో వ్యవహరించి వారి సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు వ్యవహరించగా, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, బాలిక విద్య కోఆర్డినేటర్ జె అన్నామని, వివిధ పాఠశాలల నుండి 300 మంది ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించాలి

**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్**

**–కాంగ్రెస్ పార్టీకి దిశ నిర్దేశం కేవలం ఎడవల్లి కృష్ణ వల్లే సాధ్యం**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ అన్నారు. బుధవారం పట్టణపరిధిలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ అధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చింది,కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసింది,యాభై వేల సభ్యత్వాలు చేయింది,రూ 10లక్షలను కట్టింది,ఏఐసిసి,పిసిసి తెలిపిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసింది,పార్టీ జెండాను పది సంవత్సరాలుగా మోసింది ఎడవల్లి కృష్ణ అని పేర్కొన్నారు. టికెట్ విషయాయంలో చిన్న మనస్థాపం చెంది పార్టీ విడి వెళ్ళారు కానీ తను ఇష్టపూర్వకంగా వెళ్ళలేదని, కాంగ్రెస్ అంటే అతనికి ప్రాణం,వరంగల్ డిక్లరేషన్ లో నియోజకవర్గం నుండి నాలుగు వేల మందిని తలించిన ఘనత ఎడవల్లి కే దక్కిందన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో సుమరు రెండు వేల మందితో యాత్రలో పాల్గొన్నారని, ప్రతి ఒక్క కార్యకర్తలు అండగా నిలిచారని,పార్టీ కోసం కొన్ని కోట్లు ఖర్చు పెట్టుకున్నాడని, ఒక్క పదవి కూడా అనుభవించలేదన్నారు. ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో కార్యకర్తల పరిస్థితి తెగిపోయిన గాలి పటంలా అయ్యిందని, మళ్ళీ పూర్వ వైబవం రావాలి అంటే కేవలం ఎడవల్లి కృష్ణ వల్ల సాధ్యమని, నియోజకవర్గంలో మరల ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని అధిష్టానం పునరలోచన చేసి ఎడవల్లి కృష్ణ నీ పార్టీలోకి ఆహ్వానించాలని కోరారు.ఈ సమావేశంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వీరయ్య చౌదరి, దస్తగిరి జిల్లా మైనార్టీ నాయకులు కట్ట సోమయ్య ఓబిసి అధ్యక్షులుచారి, ఓబిసి టౌన్ అధ్యక్షులు, గుండా శ్రీను, మండల కార్యదర్శి, సాంబయ్య బీసీ సెల్ కార్యదర్శి, రాము నాయక్ ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు, పెంకి శ్రీను, టౌన్ ఎస్సీ సెల్, శ్రీను, రూరల్ నాయకులు, పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పనులలో లక్షల కుంభకోణం

**-జాబు కార్డులకు వంద రూపాయలు వసూలు ???**

**-పనిచేయని వారి ఖాతాలో నిధులు.**

**-అవినీతి సహకరించింది ప్రజాప్రతినిధులు ???.**

**-సమగ్ర విచారణ చేపడతాం.**

**-డిఆర్డిఏ ఏడి.**






అశ్వాపురం సూర్యా మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో 2022,23 సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్వహించిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించగా లక్షల అవినీతి జరిగినట్లు గ్రామసభలో ప్రాథమిక సమాచారం.వివరాల్లోకి వెళితే 2022బి23వ సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు నిర్వహించిన పనులలో రూ 39 లక్షల అవినీతి కుంభకోణం జరిగినట్లు ఎం బి రికార్డు ప్రకారం తనిఖీ నిర్వహించారు. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాలుగా మేటుగా పనిచేస్తున్న 700 మంది ఉపాధి హామీ కూలీల వద్ద ఒక జాబు కార్డుకు రూ వంద రూపాయల చొప్పున భారీగా ముడుపులు వసూలు చేసి అక్రమాలకు పాల్పడినట్టు తనికిలో స్థానిక ఉపాధి హామీ కూలీలు లిక్తపూర్వకంగా ఫిర్యాదు చేశారు

**–పని జరిగింది రూ 39 లక్షలు. అవినీతి జరిగినది రూ 17 లక్షలు?**

గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పనులలో గ్రామంలో నిర్వహించిన ఇంకుడు గుంటలు, ఎవరి గ్రీన్ లో మొక్కలు నాటే కార్యక్రమం, నర్సరీలు, వైకుంతధామం, వివిధ రకాల పనులు నిర్వహించి లక్షల రూపాయలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులలో కూలీలకు ఇవ్వవలసిన రూపాయలను అక్రమంగా సుమారు రూ 17 లక్షల నిధులు దుర్వినియోగం జరిగినట్లు సామాజిక తనిఖీ వీఆర్పీలు డిఆర్పిలు నిర్వహించిన నివేదికలో వెల్లడించినట్లు మండల సామాజిక వేద వేదికలో వివరించారు.

**–జాబ్ కార్డు ఒకరిది, పని నిర్వహించేది మరొకరు. బినామీ ఖాతాలో డబ్బులు.**

ఉపాధి హామీ పనులకు నిబంధన ప్రకారం సంబంధిత మేటు, టి ఏ లు, ప్రాథమికంగా బాధ్యత వహించాల్సిన వారిని ప్రధాన బాధ్యులుగా నిర్వహించి, అధికారులు ఈసీ పర్యవేక్షణ లోపంతోనే అధిక మొత్తంలో అవినీతి జరిగినట్లు తేటతెల్లమవుతుంది. జాబు కార్డు ఒకరిది, ఉపాధి హామీ కూలీలుగా పనిచేసేది వేరే వ్యక్తులు. అధికారులు తనిఖీ నిర్వహించకపోవడంతోనే లక్షల రూపాయలు అక్రమాలకు పాల్పడడానికి మండల ఉపాధి హామీ అధికారుల నిర్లక్ష్యం తో పాటు, అవినీతికి ప్రధాన సూత్రధారుడు మేట్ చేసినట్లు గ్రామసభలో గ్రామస్తులు వెల్లడించారు. ఏ కాకుండా పనిచేయకుండా మస్టర్లు వేయించుకొని వేల రూపాయలు మా ఖాతాలో వేయించుకొని, ప్రజా ప్రతినిధులు, మేట్, జాబ్ కార్డ్ హోల్డర్ వాటాలుగా పంచుకున్నట్లు పంచాయతీ పరిధిలో గుసగుసలు ఎగిపిస్తున్నాయి.

**–ఈ అవినీతికి బాధ్యులు అధికారులా! ప్రజాప్రతినిధులా?**

ఒక సంవత్సరంలో 39 లక్షల పదము నిర్వహిస్తే, దానికి పూర్తి బాధ్యత వహించాల్సిన పంచాయతీ కార్యదర్శి. మేటర్నరీ సెలవుల్లో వెళ్లడం, దాన్ని పర్యవేక్షించాల్సిన ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం, మేటుగా వ్యవహరిస్తున్న సదరు వ్యక్తి స్థానిక ప్రజాప్రతినిల సహకారంతోనే నిర్వహిస్తున్న అవినీతికి సంబంధిత అధికారులు వత్తాసు పలకటంతోనే మండల అధికారులే ప్రధాన బాధితులుగా వ్యవహరించాలని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రీ ఇంక్వైరీ పెట్టించి విచారణ చేపడతాం.– డి.ఆర్ డి ఏ.ఏ. పి.డి మల్లెమడుగు గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతి అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ చేపట్టి విచారణలో ఇచ్చే నివేదిక ప్రకారం అవినీతికి పాల్పడిన సంబంధిత అధికారులపై శాఖ పరిమళ చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో సీతారామయ్య, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి డిఆర్పి వీఆర్పీలు, ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు బస్సు డిపో సమస్యలు పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే కోరం కనుకయ్యకు ముద్రగడ వంశీ విజ్ఞప్తి.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– సమస్యల వలయంలో ఇల్లందు బస్సు డిపో ఉందని బస్సు డిపో సమస్యను పరిష్కరించాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ కోరారు. ఎన్నికల సమీపిస్తుండడంతో గత ప్రభుత్వం హడావుడిగా మినీ బస్సు డిపో ఏర్పాటుచేసి సరైన వసతులు లేక డిపో కార్మికులు, ప్రజల ఇక్కట్లు పడుతున్నారని, దశాబ్దాల కాలం నుండి నియోజకవర్గమైన ఇల్లందు ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయాలని వివిధ రాజకీయ నాయకులు కుల సంఘాలు ప్రజలు ఎన్నో రకాలుగా నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు చేసి పోరాడడంతో గత ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నాటి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బస్ డిపో నిర్మాణానికి మినరల్ ట్రస్ట్ ఫండ్ (డిఎంఎఫ్) దాదాపు మూడు కోట్ల నిధులతో ఆర్టీసీ ప్రాంగణంలో దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో హడావుడిగా సాటిలైట్ బస్సు డిపోను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం ఇల్లందు ఆర్టీసీ డిపోలో సరైన సౌకర్యాలు లేక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజలు తమ గమ్యానికి చేరుకోవడానికి సమయానికి సరైన బస్సులు లేక ప్రజలు ఇక్కట్లు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత బస్సులకే ఇల్లందు స్టిక్కర్ అంటించి పాత బస్సులు నడుపుతున్నారని ఒక్క కొత్త బస్సు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన వాపోయారు. కార్మికులకు సైతం భోజనం చేయటానికి డైనింగ్ హాల్ లేదన్నారు. కార్మికులు విశ్రాంతి తీసుకోవడానికి సరైన గదులు లేక ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు. బస్టాండ్ చుట్టుపక్కల వైన్స్ ఉండటంతో మందుబాబులు తాగడానికి బస్ డిపో అడ్డగా ఉందని డిపో ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సైతం ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో బస్టాండ్ ప్రాంగణంలో సిసి రోడ్డు ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రజలు కార్మికులు ఇబ్బందులకు గురికాకుండా ఇల్లందు ఆర్టీసీ డిపో పూర్తిస్థాయిలో అన్ని వసతులు కల్పించే విధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవ తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున కోరుతున్నారని తెలిపారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-హమాలి ఫెడరేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కొక్కుసారంగపాణి.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లెందు మండలం పోలారం గ్రామంలో ఏర్పాటుచేసిన కొమరారం,రొంపేడు ఏరియా హమాలీల సమావేశంలో ఆయన హాజరై ప్రసంగించారు. నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులు అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని అన్నారు. 50 సంవత్సరాల వయసు పైబడిన హమాలీలకు నెలకు రూ6000లు పెన్షన్ ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్(ఐ ఎఫ్ టి యు)జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు జటంగి వెంకన్న, నాయకులు కిన్నెర పగడయ్య,బొర్ర బిక్షం, నరేష్, బానోత్ కిషన్, పందిర్లపల్లి శ్రీను, కృష్ణ, మోహిలాల్, పాల్గొన్నారు.

# ఇల్లందు నుండి మార్కోడుకు బస్సు సౌకర్యం కల్పించండి



ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు నుండి మర్కోడ్ కు ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకు మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని ఓ కార్యక్రమంలో బుధవారం ఇల్లందుశాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా మండలానికి విచ్చేసిన కోరం కనకయ్యను మండల కాంగ్రెస్ నాయకులు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, తాళ్లపల్లి వెంకన్న, చిరంజీవి, నాగేష్, గౌరమ్మ, సత్యనారాయణ, కృష్ణ బాబు, రణం శేఖర్, రమేష్, వెంకన్న, రాము, రవి, భరత్ తో పాటు ముఖ్య నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఆర్టీసీ డిపో నుండి మర్కోడుకు వస్తావు కరీం కల్పించాలని దాని ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన సభ్యులు కోరం త్వరలోనే ఆర్టిసి డిఎంతో మాట్లాడి బస్సు సౌకర్యం కలిపిస్తానని హామీ ఇచ్చారు.





# మానవత్వం పరిమళించింది...!

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని మొండికుంట గ్రామంలో గత కొంతకాలంగా ఓ మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డు పక్కన ఉన్న బల్లకే పరిమితమై అక్కడే జీవనం సాగిస్తున్నాడు. మాసిపోయిన బట్టలు.. పెరిగిన జుట్టు... దుబ్బ, ధూళి పట్టిన గడ్డం అతనిని చూసి కొందరు..చి..చి..అనుకుంటే వెళ్లే వారే మరికొందరు ఆ మతిస్థిమితం లేని వ్యక్తి వస్తున్నాడు అంటే అతనికి దూరంగా పారిపోతున్నారు. అసలే ఎండాకాలం పెరిగిపోయిన జుట్టుతో ఇబ్బంది పడుతున్నాడని చూసిన మానవత్వం ఉన్న కొందరు అతనికి సఫర్యలు చేసి పెరిగిన జుట్టును తీయించి కొత్త బట్టలు వేయించారు. ఆ పిచ్చివాడే ఇప్పుడు నవ యువకుడి లా తయారయ్యాడు. అలా తయారు చేసింది ఎవరో కాదు చుట్టుపక్కల షాపు వారే మేడిపల్లి రాజేష్,మాసిరెడ్డి వెంకటరెడ్డి, మిట్ట కంటి రాంరెడ్డి టీచర్, జంపాల ఉపేందర్ మేడిపల్లి సురేష్, మానవత్వం చాటిన వీరికి గ్రామస్తులు మదిలో కృతజ్ఞతలు చెబుతున్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు పై రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై ఇల్లందు మున్నూరు కాపు పట్టణ సంఘం అధ్యక్షులు పింగళి నరేష్ నాయుడు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో బుధవారం పాలాభిషేకం చేశారు. నాయకులు పింగళి నరేష్, కొక్కు నాగేశ్వరరావు, చిల్లా శ్రీనివాసరావు, న్యూస్ రీడర్ పగడాల చందు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరముల నుండి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో అత్యధికంగా మున్నూరు కాపు కులస్తులు ఉన్నారని వారు అనేక ఏళ్లుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం నుండి ఎలాంటి సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని రాస్తారోకోలు ధర్నాలు వినతిపత్రం అందజేసినప్పటికీ గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని వారు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల లోపే ప్రజాపాలనందిస్తూ ప్రజల ఇబ్బందులు గమనిస్తూ వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తూ నేడు అన్ని కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని వారు కొనియాడారు. మున్నూరు కాపు కులస్తులకు మిగతా కులస్తుల మాదిరిగానే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మున్నూరు కాపు కులస్తులు అందరూ సంతోషించదగ్గ పరిణామం అన్నారు. మున్నూరు కాపు కులస్తులలో అర్హత కలిగిన పేదవారిని గుర్తించి 6 గ్యారంటీ పథకాలను అందజేసే విధంగా కృషి చేయాలనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, బిగ్ న్యూస్ ఛానల్ రిపోర్టర్ ఉమా,ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ ఎదలపల్లి అనసూయతదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వరం..

**–కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వరమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలపరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని 25 నీరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఇబ్బందులు తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అమలు చేసినటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. భద్రాచలంలో 11వ తారీకున ఇందిరమ్మ ఇండ్లు పథకం అమలు చేశామని ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకత్వంపై మోపిన కేసును బేషరతుగా ఎత్తివేయాలి.

**-ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పరిపాలన సాగించాలి**
**-న్యూడెమోక్రసీ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నాయకుల డిమాండ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర రాష్ట్ర,జిల్లా స్థానిక నాయక త్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చి రాగానే పూసపల్లి కుట్ర కేసు బనాయించి నిషేధిత పార్టీగా సృష్టించడంలో కాంగ్రెసు పార్టీ అంతర్యం ఏమిటో అర్థమవుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు జి అనురాధ అన్నారు. బుధవారం పూసపల్లి కుట్రకేసు ఎత్తివేయా లని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్త గూడెం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా నాయకులు ఎల్.విశ్వనాథం అధ్యక్షత వహించగా అనురాధ మాట్లాడారు.ఫిబ్రవరి 14న ఆరోగ్యంలా బాగోలేక హాస్పిటల్ కి పోయి వస్తున్న సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ తో పాటు గోపి, పుల్లయ్య మరో ఇద్దరిని అరెస్టు చేసి 17 తారీకున కోర్టులో హాజరు ప పరిచారన్నారు.పుల్లన్నను చిత్రహింసలకు గురిచేసి 24 మంది లీగల్ నాయకత్వంపై కేసు నమోదు చేశారని తెలిపారు. వీరిపై 120 (బి)రాజద్రోహం కేసు నమోదు చేశారు.సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య,తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కమిటీలో ఉన్నటువంటి కే.గోవర్ధన్, కార్మిక సంఘం నాయకులు జే. సీతారామయ్య పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావులు ఈ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకమైన పాత్రను పోషించారో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియంది కాదని చెప్పారు. ప్రజా నాయకులపైఅక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం మైనదన్నారు.ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార సందర్భంగా న్యూడెమోక్రసి.పార్టీకి ఆహ్వానం పంపి నేడు నిషేధపు పార్టీ అనడం ఏమిటని ప్రశ్నించారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజల పక్షాన గత 50 సంవత్సరాల నుండి అనేక ఉద్యమాలని చేసి పేద ప్రజలకి లక్షలాది ఎకరాలని సాధించి పెట్టామని,ఎన్నికలలో పాల్గొంటు ఆరుసార్లు ఎమ్మెల్యే, పలు జడ్పిటిసి,ఎంపీపీ,సర్పంచు గెలుచుకొని ఒక చారిత్రక విప్లవ పార్టీగా ఈ దేశంలోనే ఒక గుర్తింపు తెచ్చుకుందని వివరించారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీపై గతంలో తెలంగాణ ప్రభుత్వం తాడ్వాయి,కిచ్చనపల్లి కేసులు పెట్టిందని, 50 రోజులకే కాంగ్రెసు ప్రభుత్వం ఈ నిర్బంధాన్ని కొనసాగిస్తుందని విమర్శించారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికైన తర్వాత కొత్తగా ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ వాగ్దానం ఇచ్చినటు వంటి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య పద్ధతులలో పరిపాలన కొనసాగిస్తా నని,స్వేచ్ఛను కొనసాగిస్తామని చెప్పినటు వంటి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అదే క్రమంలో పెట్టినటువంటి కేసుల్ని మొత్తం కూడా ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం.ఎల్) ఐ ఎఫ్ టి యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య,న్యూడెమో క్రసి జిల్లానాయకులు తుపాకుల నాగేశ్వరావు,ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్,రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, ఎస్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు చారువాక,టిపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ మంతెన సంజీవరావు, జిల్లా నాయకులు,ఎట్టి ప్రశాంత్ పిడిఎస్ యు అధ్యక్షులు ఏ.సాంబ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏ.గణేష్ ఏఐకేఎంఎస్ నాయకు లు రామ్మూర్తి,హార్జ్యా, సున్నం భూలక్ష్మి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కారం బుచ్చయ్య, కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానస వికాస్ స్కూల్ లో సైబర్ సురక్షత

**జాతీయ భద్రత అవగాహన సదస్సు**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )- పట్టణపరిధిలో ప్రగతి నగర్ లోని మానస వికాస్ పాఠశాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ సురక్షత- జాతీయ భద్రత గురించి వివరించారు.ఈ సందర్భంగా 3 టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ విజయకుమారి వారి బృందం సైబర్ సురక్షతను, ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో డయల్ చేయాల్సిన ఫోన్ నంబర్లు ను తెలియచేసారు. ప్రతి ఒక్కరు సామాజిక మాధ్యమాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న పిల్లలు మొబైల్‌కి దూరంగా ఉండాలని, తెలియని లింకుల పైన క్లిక్ చెయ్యడం ద్వారా అకౌంట్‌లలో ఉన్న డబ్బును కోల్పోతారని క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి స్కూల్ కరెస్పాండంట్ గోగినేని కవిత మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పోలీస్ వారి సూచనలు పాటించాలని అత్యవసర సమయంలో నంబర్లను ఉపయోగించుకోవాలని చెప్పారు. అవసరం లేని, అపరిచితమైన లింకుల పై క్లిక్ చెయ్యకూడదన్నారు.ఈ కార్యక్రమంలో కో కరెస్పాండంట్ భార్గవ్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీవాణి, ఫర్జానా, రమాదేవి,దుర్గ,ఇందిర, గేసియ,అనూష, అపర్ణ,సౌమ్య, దేవిక,హుస్సేన్, సురేష్, సతీష్, శిరీష, కవిత, ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పై ఐఎన్‌టియుసి వినతి పత్రం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) - సత్తుపల్లి జే.వి.ఆర్ఓసి ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని ఎండల తీవ్రత ఉన్నందున కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కాలరీ మేనేజర్ నరసింహారావు కి ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జేవిఆర్ ఓసి లో పనిచేసే ఉద్యోగుల కోసం క్వారీలో షెల్టర్లు ఏర్పాటు చేసి మంచినీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని, వర్క్ షాప్ డంపర్ సెక్షన్‌లో వాటర్ కూలర్ ఏర్పాటు చేయాలని,హెచ్. ఈ.ఎం.ఎం సెక్షన్ లో డంపర్లు, శవల్స్ లాడర్ హ్యాండిల్స్ క్లాత్ ఏర్పాటు చేయాలని,ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బ్లాస్టింగ్ సమయంలో మార్చాలని క్వారీలో దుమ్ము ధూళిని అరికట్టడానికి నూతనంగా వాటర్ ట్యాంకర్లు తెప్పించి స్ప్రే చేపియాలని, క్యాంటీన్లో, రెస్టాలలో అవసరమైన చోట ఏసీలు, ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేయాలని పలు సమస్యల పైన చర్చించడం జరిగింది. ఉద్యోగుల సమస్యల పైన మేనేజర్ నరసింహారావు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్‌టియుసి నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# రహదారుల ఆక్రమణ విషయంలో పట్టింపే లేని మేజర్ పంచాయితీ అధికారులు

**-అధికారులు మౌనం ఎందుకు?**

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారులు ఆక్రమణకు గురైన సంగతి విధితమే ,ఈ విషయమై గత వారంలో సూర్య దినపత్రికలో ప్రచురించడం జరిగింది, ఆ వార్త చదివిన ప్రజల్లో స్పందన వచ్చింది కానీ అరికట్టాల్సిన అధికారులు తమకేం పట్టనట్లు మౌనం వహించడంతో వ్యాపారస్తులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. స్థానిక మేజర్ చాయతీ అధికారులు స్థానిక వ్యాపారస్తులకు అండదండలు ఉండడంతో అధికారులు కనీసం సదరు దుకాణదారుల పై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుండి బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఈ ఆక్రమణ విషయంలో అధికారులు ఎందుకు స్పందించడం లేదని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే డ్రైనేజీల్లో పూడికలు తీయక దశాబ్ద కాలం కావస్తున్నా అవి పూడిపోవటం వల్ల వాటిని దాటుకుంటూ షెడ్డులు నిర్మించుకోవడం జరిగిందని అందువల్లే డ్రైనేజీలు కనుమరుగు అయిపోయాయని వర్షాకాలం వచ్చిందంటే మండల కేంద్రంలోని అన్ని చెరువులు కుంటలు నిండుటం వల్ల డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే మండల కేంద్రం మొత్తం అతలాకుతలం అవుతుంటే, డ్రైనేజీ వ్యవస్థని దాటుకుంటూ వచ్చి రోడ్ల మీదనే షెడ్లు వేసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు, ఇదంతా చూస్తూనే పంచాయతీ సిబ్బందికి ఏమీ పట్టనట్లు ఉంటున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు నియమ నిబంధనలను గాలికి వదిలేసి వర్షాకాలం మాత్రం నామమాత్రంగా పనులు చేపిస్తూ కాలయాపన చేస్తున్నారని భవిష్యత్తులో డ్రైనేజీలు పూడికలు తీయించకపోతే వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తుతాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# 19 రోజుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం అధిగమిస్తాం

**-రోజుకు 2.42 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి**
**-సింగరేణిలో భారీగా ఉద్యోగాల నియామకం**
**-విలేకరుల సమావేశంలో సింగరేణి డైరెక్టర్ ఎన్ వి కె. శ్రీనివాసరావు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థలో 2023- 24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్నిమరో 19 రోజుల్లో సాధిస్తామని సింగరేణి డైరెక్టర్ ఎన్ వి కె. శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం సింగరేణి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12వ తేదీ నాటికి 65.41 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని రానున్న 19 రోజుల్లో మిగిలిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, సింగరేణి సంస్థ లో ఉద్యోగాల నియామకాల గురించి వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని అధికమించడంలో ఇంకా 19 రోజులు మిగిలి ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో రోజుకు 2.42 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలని, ఆ దిశగా కార్మికుల కృషి చేయాలని కోరారు. బొగు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు 70 మిలియన్ టన్నుల బొగు రవాణా చేయాల్సి ఉందని తెలిపారు. మంగళవారం నాటికి 65.59 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రోడ్డు, రైలు మార్గాల ద్వారా వినియోగదారులకు చేరవేసినట్టు వివరించారు. నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు ఈ ఏడాది ఏరియా లోని జీకే ఓ సి, సత్తుపల్లి జెవిఆర్ ఓసి- 2 నుండి అనుకున్న బొగ్గు ఉత్పత్తి కాకపోవడంతో కొంత వెనుకబడి ఉన్నామని తెలిపారు. మొత్తంగా అనుకొనే లక్ష్యాన్ని అధిగమించేందుకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని బొగ్గు గనుల లక్ష్యంలో పెంపుదల చేశామని దీంతో అనుకున్న లక్ష్యాన్ని అధిగమించేందుకు అవకాశం ఉంటుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 600 బహిర్గత, అంతర్గతంగా 1241 పోస్టులు భర్తీ చేశామని మొత్తం 1841 పోస్టులు భర్తీ చేయగా ఇప్పటికే భారీగా ఉద్యోగ ప్రకటన జారీ చేసిందని మరో 1352 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. ఉద్యోగ నియామకం పారదర్శకంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఉద్యోగ నియమకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే (ఈసి ఐ ఎల్) ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీకి పరీక్షల నిర్వహణ ఒప్పందం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ద్వారా పెద్ద ఎత్తున నియామకాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణి చరిత్రలో ఇప్పటివరకు ఏర్పాటు చేయని కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా పథకాన్ని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. పర్మినెంట్ కార్మికులే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు సైతం హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకు ద్వారా ప్రమాద బీమా రూ. 30 లక్షలకు వర్తింపు చేసే విధంగా బ్యాంకు యాజమాన్యం ముందుకు వచ్చారని వివరించారు. సింగరేణి వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, సింగరేణి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువకులకు ఇదంతా ఉపయోగపడుతుందని తెలిపారు. 34 రకాల స్కిల్స్ కోసం నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో కొత్తగూడెం కేంద్రంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా సోలార్ ప్లాంట్ల ద్వారా మరింత విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు అనుకూలంగా ఉన్న రాజస్థాన్,గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలతో చరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంటే కాకుండా విద్యుత్ సంస్థల నుండి సింగరేణి కి రావలసిన రూ 29వేల కోట్ల బకాయిల విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దింతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం సదరు బకాయిలను సింగరేణికి చెల్లించేందుకు త్వరలోనే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సింగరేణిలో ఇల్లందు జేకే 3 ,వికే 7 ఉపరితల బొగ్గు ఘనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.అయితే సదర్ బొగ్గు ఘనులు ఇప్పటికే ప్రారంభించవల్సి ఉండగా కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు ఇవ్వడంలో జాప్యం జరిగిందన్నారు.ఒరిస్సాలోని నైని కోల్ బ్లాక్ ను ప్రారంభించేందుకు రూ 350 నుండి రూ 500 కోట్లు వ్యం అవుతుందని ఈ కోల్ బ్లాక్ నుండి మరో 30యేండ్లు బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో జిఎంలు కే. బసవయ్య, బి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు తక్షణమే చెల్లించాలి

**- కలెక్టరేట్ వద్ద సిఐటియు ధర్నా**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పెండింగ్ లో ఉన్న వేతనాలు బిల్లులు తక్షణమే చెల్లించాలి లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. పద్మ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి విద్యాశాఖ సూపరిడెంట్ జ్యోతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది .సూపరిడెంట్ జ్యోతి మాట్లాడుతూ జీతాలు బిల్లులు మే మొత్తం చేసాము ఇంకొక బేరులో ఉన్నాయి .ప్రభుత్వం ఎప్పుడు బడ్జెట్ రిలీజ్ చేస్తే అప్పుడు డబ్బులు వస్తాయి మేం మాత్రం ప్రభుత్వానికి పంపాము మా చేతిలో ఏం లేదని చెప్పారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షు లు జి.పద్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు నిరుపేదలు అట్లాంటి పేదలు పెట్టుబడి పెట్టి వంట చేసిన డబ్బులను నెలల తరబడి సంవత్సరాలు తరబడి ఇవ్వకపోవడం దుర్మార్గం అని పేదలను మరింత పేదలకు చేయడమేనని అప్పులపాలు చేయడమేనన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 9,10 నెలలైనా బిల్లులు జీతాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం, ఆన్యాయమని అన్నారు . కార్మికులు పెట్టుబడి పెట్టిన డబ్బులను వెంటనే చెల్లించాలి కానీ ఇంకు బేర్లో పెట్టడం అనేది సరైనది కాదని అన్నారు. నెలల తరబడి సంవత్సరాల తరబడి జీతాలు ఇవ్వకపోతే బిల్లులు ఇవ్వకపోతే కార్మికులు ఎలా వంట వండి పెడతారని ప్రశ్నించారు . మధ్యాహ్న భోజన కార్మికులు ఇప్పటికీ ఒక్కొక్క కార్మికురాలు రూ 50.60 వేలు, పెద్ద స్కూల్ అయితే రూ 2లక్షల వరకు కూడా అప్పులు చేసి పెట్టారని అన్నారు . ఒకపక్క హెచ్ఎంలు మీరు పెడతారా పెట్టరా పెట్టకపోతే మీ స్థానంలో ఇంకొకన్ని పెడతాం. మీ చేయకపోతే మీరు ఇంటికి వెళ్లిపోండి అని బెదిరింపుల గురి చేస్తున్నారు ఇటు పెట్టలేక అప్పులు తీసుకురాలేక మధ్యాహ్న భోజన కార్మికులు విలవిలలాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సినటువంటి బిల్లులు జీతాలు తక్షణమే చెల్లించాలని అన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ 10 వేల వేతనం చెల్లింపులు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని గతంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కానీ నేటికి చెల్లింపులు చేయకపోవడంతో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన రూ.10,వేలు వేతనం వెంటనే అమలు చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో వంట మానే సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ డి .సుల్తానా, మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామలక్ష్మి, జిల్లా కోశాధికారి వెంకట్, నర్సమ్మ, ఈశ్వరమ్మ, రాణి, నజీమా, అరుణ, అనసూర్య, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు...

**-హర్షం వ్యక్తం చేసిన మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు**



లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) -ప్రత్యేక ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల.రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్యులలో ఎంతో మంది వెనకబడిన వారు ఉన్నారని వారి ఆర్థికంగా అభివృద్ధి పరచుట కొరకు సామాజికంగా రాజకీయంగా ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి పోరాడుతూనే ఉన్నామని కాని గత ప్రభుత్వాలు ఏనాడు మా గోడు పట్టించుకోలేదని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 95 రోజుల్లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మండల ఆర్యవైశ్యుల సంఘం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కూర శ్రీధర్ , జిల్లా నాయకులు ధారా రమేష్ , గెల్ల జగన్నాథం ,ఎడమ కంటి మోహన్ రావు ,చారి గుండ్ల వెంకట నాగేశ్వరరావు, మేళ్లచెరువు రమేష్, కూర పవన్ కుమార్, వందనపు రాము, వంకాయల సాయి ప్రసాద్, తాటికొండ సంతోష్, ఉప్పల మధు, ఎస్ ఎస్ వి నాగరాజు , ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జోగారావు

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) - కేంద్రంలోని కూలి లైన్ లో మాదిగలకు "ప్రత్యేక మాదిగ కార్పొరేషన్" ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల.రేవంత్ రెడ్డి,మాజీ యస్.సి. కార్పొరేషన్ చైర్మన్, మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ,మాదిగలను చైతన్య పరుస్తున్న డా.పిడమర్తి రవి చిత్రపటానికి మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు.జోగారావు అధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ మాదిగలకు, మాదిగ ఉపకులాకు సపరేట్ "ప్రత్యేక మాదిగ డెవలప్ మెంట్ కార్పొరేషన్" ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యస్.సి. వర్గీకరణలో మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనకు చొరవ తెసుకోవాలని, జనాభా దామాషా ప్రకారం మాదిగ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు.ఈ పాలాభిషేకం కార్యక్రమంలో గజ్జి.శ్రీనివాస రావు, ఎల్.నాగేశ్వరరావు, సునీత, పద్మ, శిరీష, పవన్, కుమార్, రాజేందర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి గ్రామ సమాఖ్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**- కృతజ్ఞతలు తెలియజేసిన వివోఏ పద్మ**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )- మండలపరిధిలోని గౌతంపూర్ కాలనీ ప్రగతి గ్రామ సమైక్య గ్రామదీపిక పద్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా పరిషత్ సీఈవో ప్రసుత రాణి, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ అధ్యక్షురాలు మధురవాణి శాలెం రాజు, భవాని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, అమృత హాస్పిటల్ ఎండి డాక్టర్ బాబురావు, వైస్ ఎంపీపీ మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కంచర్ల మాట్లాడుతూ స్త్రీ కుటుంబా భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుందని అంతటి గొప్ప మహిళల అందరికీ మనసారా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అమ్మంటే అంతులేని సొమ్మని అది ఏనాటికి తరగని భాగ్యమని అమ్మ మనసును అమృతమే చూడలని అమ్మఒడిలో స్వర్గమే ఉంటుందని కార్యేషు దాసి కరణేషు మంత్రి భోజేసు మాత అంటూ అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. జడ్పీ సీఈవో మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననమే లేదని స్త్రీ లేకపోతే గమనమే లేదని స్త్రీ లేకపోతే సృష్టిలో జీవమే లేదని స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని కంటిపాపలా కాపాడే స్త్రీ మూర్తులఅందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించిన కార్యనిర్వాహకులు ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ని అభినందించారు . అనంతరం సింగరేణి సేవ అధ్యక్షురాలు మధురవాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలకు చేరాలని ప్రతి ఒక్క మహిళ ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఉద్యోగాలలో పురుషులకు సమానంగా మహిళలు పోటీపడుతున్నారని ఇప్పటికే మహిళలను చైతన్యం వచ్చిందని మునుముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని వారన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారు అక్కడ సుఖసంతోషాలు వర్ధిల్లుతాయని వారు ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి షాబిర్ పాషా మాట్లాడుతూ మహిళలు వారి హక్కులు సాధించడంలో సఫలీకృతం అవుతున్నారని మహిళలు కూతురుగా తల్లిగా చెల్లిగా భార్యగా రూపాంతరం చెందుతు పురుషులకు చేదోడువాదాడుగా ఉంటున్నారని మహిళలు ఇప్పటికే చైతన్యం వచ్చిందని ముందు కూడా అదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలన్నారు. అనంతరం కల్చరల్ ప్రోగ్రామ్స్ లో పాల్గొని విజయం సాధించిన వారికి బహుమతులు అమృత హాస్పటల్ డాక్టర్ బాబురావు గెలుపొందిన వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎం లను ఆశ వర్కర్లను వివిధ పంచాయతీల గ్రామ దీపికలను గౌతమ్ పూర్ సెక్రెటరీ జ్యోతి మాజీ ఉమ్మడి పంచాయతీ ఎంపిటిసి అక్కారపు సుందరబయమ్మ, రుద్రంపూర్ ఉపసర్పంచ్ షాహిన్, తిలక్ నగర్ మాజీ వార్డు నెంబర్ అంతర్పుల శివకుమార్, రిపోర్టర్లను ఘనంగా శాలువాతో సన్మానించి ప్రగతి గ్రామ సమాఖ్య మెమొండాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ దీపిక పద్మ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రగతి వివో గ్రామ దీపిక పద్మ, నిర్వాహకులు ఉమా, లావణ్య, సుమ, కాలం మరియా,రాణి, లావణ్య, ప్రగతి గ్రామ సమాఖ్య మహిళలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఉప్పొంగిన అభిమానం

## – సీ సీ రోడ్లను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్
## – ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు ఘన స్వాగతం పలికిన తాళ్లూరు వెంకటాపురం గ్రామ ప్రజలు

**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (13) :**

మండలంలో కృష్ణయ్య బంజరు, లింగాల, ఎర్రబోయినపల్లి ,పెద్ద కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం ,తెలగవరం మర్లపాడు, చిన్న కోరుకొండి, తదితర గ్రామాలలో సత్తుపల్లి తొలి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ కుమార్ లు మండలంలో బుధవారం సీ సీ రోడ్లను ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఆఅనంతరం మండల ప్రజలు ఆమె ఎమ్మెల్యే అయినంక తొలి సారి గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న శుభ తరుణంలో ఆమెకు ప్రజలు బ్రహ్మరధాలు పడుతూ పూల వర్షంలో,బ్యాండ్ మేళాలు , తాళాలు కేరింతలు నడుమ ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, గత పాలకులు కేవలం వారు అనుకున్న వారి కే రోడ్లు కానివ్వండి, అభివృద్ధి పథకాలు కేవలం వారికే , అట్టి ఫలాలు అందాయని, మిగిలిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏటువంటి ఫలాలు అందలేదని ఆమె దుయ్యబట్టారు. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా పార్టీ ప్రభుత్వంలో అభివృద్ధి ఎన్నడూ లేని విధంగా వేగవంతంగా జరుగుతుందని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మంత్రులు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సారథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ల కృషి పలు గ్రామాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ఆధ్వర్యంలో ఈ నాడు ప్రజా ప్రభుత్వం పాలనలో ఇటువంటి అభివృద్ధి జరిగిందని, కేవలం ప్రజా ప్రభుత్వం ఏర్పడినిండా మూడు నెలలు కాకముందే అభివృద్ధి వేగవంతంగా జరిగిందని ఆమె అన్నారు. గత ప్రభుత్వ పాలకులు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానని ,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తానని, ఎన్నో పగడ్బాలు పలికి చివరికి రాష్ట్రానికి నాన విదాలుగా, అప్పులు చేశారని ఆమె అన్నారు. అందుచేతనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కే సీ ఆర్ కు తగిన గుణ పాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని అధారించారని అనే అన్నారు. అనంతరం నూతనంగా కొలువు తీరిన మోదుగు సుధీర్, మోదుగు రానిమ్మ లకు ఆమె శాలువాలతో ఘనంగా సన్మానించారు.వీటికి గాను యన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా కిష్టయ్య బంజరు ఐదు లక్షలు, లింగాల 30 లక్షలు ,పెద్ద కోరుకొండి 10 లక్షలు, మర్లపాడు ఐదు లక్షలు ,చిన్న కోరుకొండి 25 లక్షలు గాను, ఎర్రబోయినపల్లి 20 లక్షలు, తాళ్లూరు 15 లక్షలు, తెలగవరం 8 లక్షలు ఈ నిధులు ద్వారా ఇవ్వడం జరిగిందని, మొత్తం ఒక కోటి 18 లక్షలు అనే ఆమె తెలిపారు.ఈ కార్య క్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు, నున్నా రామకృష్ణ,యువ నాయకులు తోటకూర రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, పెద్దకోరుకొండి గ్రామం నుండి మర్శకట్ల బాలరాజు, దేవవరపు సత్యన్నారాయణ ,దేవవరపు అభిలాష్, మచ్చా వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి తాళ్లూరు



వెంకటాపురం గ్రామం నుండి గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, జొన్నలగడ్డ ప్రసాదు, ముదిగొండ్ల అంజయ్య, రామిశెట్టి కృష్ణ, దొబ్బల రామారావు , జెర్రిపోతుల కోటయ్య, జొన్నలగడ్డ బాలరాజు అరిగెల యోహాను, బాబు, వసంతరావు, మోదుగు ముని, మర్శకట్ల దావీదు మర్శకట్ల దేవేందర్,తాళ్లూరు గ్రామం నుండి రామకృష్ణ, గోపి, ముత్యాలు, చందర్రావు, కల్లూరు నుండి నోటి కృష్ణారెడ్డి, ప్రభాకరచౌదరి, బొప్పన శ్రీనాథ్, పాపభత్తిని నగేష్ శివకుమార్ నాయక్, భూక్యా కృష్ణ, భానోత్ పంతులు ,లింగాల గ్రామం నుండి ,ఏనుగు సత్యంబాబు, అనిల్ , దేవరపల్లి శ్రీను మద్దినేని గోపాలరావు, చెన్నూరు గ్రామం నుండి కే వీ ఆర్, చిరసాని జమలయ్య, పసుమర్తి మోహనరావు, మండలంలో వివిధ గ్రామాల నుండి, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూసుమంచి సంత వేలం పాట... 3.9 లక్షలు....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాల యం ఆవరణలో ప్రతీ సోమవారం వారాంతపు కూరగాయల సంతకు బుధవారం వార్షిక వేలం పాట నిర్వహించగా 13 మంది డిపాజిట్ చెల్లించి పోటీలో పాల్గొన్నారు. అత్యధికముగా పాటపాడి రూ 3.9 లక్షల ధరకు మంగళి తండాకు చెందిన గుగులోతు రామారావు కైవసం చేసుకొన్నారు. ఈ కాల పరిమితి 2024 ఏప్రిల్ 1 వ తీదీ నుండి 2025 మార్చి నెల చివరి వరకు అతని అదీనంలో సంత నిర్వహించబ డుతుంది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వేణుగోపాలరెడ్డి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



బోనకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు మంగళ వారం జరిగిన వార్షికోత్సవ మహోత్సవంలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. వార్షికోత్సవ కార్యక్రమానికి సీఎంవో యలగందుల రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాల విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఓ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నేర్పరచుకొని ఆ దిశగా లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. ఏకాగ్రతతో అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు దాతలు నంబూరు నరసింహారావు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దామాల పుల్లయ్య విశిష్ట అతిథిగా విచ్చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అట్లూరి గోపీచంద్, ఉపాధ్యాయులు నరసింహారావు ,సురేష్, వెంకన్న, ఝాన్సీ, విజయలక్ష్మి, సరోజిని, త్రివేణి, ప్రేమలత, వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు, సత్యజిత్ , శ్రీనివాస్ సింగ్ పాల్గొన్నారు.

## ముదిగొండలో ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటానికి పాలభిషేకం

### –కృతజ్ఞతలు తెలిపిన మండల మున్నూరు కాపు నాయకులు



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–**

మంగళవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై కృతజ్ఞతలుగా బుధవారం మండల కేంద్రమైన ముదిగొండలో సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా తమ సమస్యలను గత ప్రభుత్వాలకి విన్నవించుకున్న పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే మేము ఎంతగానో ఎదురు చూస్తున్న మున్నూరు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన సీఎంకు, మంత్రులకు ఎంతో రుణపడి ఉన్నామని తమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పసుపులేటి దేవేందర్, మాజీ ఎంపీపీ పసుపులేటి లక్ష్మి, గుంటి కాశయ్య, ముత్తినేని సత్యనారాయణ, కాకర్ల మాధవరావు, గొడ్డిముక్కల ఉపేందర్, కనపర్తి వీరబాబు, సాదినేని వెంకటేష్, పెరుమాళ్ళ పుల్లయ్య, ఆవుల కాశయ్య, తిరుమలశెట్టి అన్వేష్, కాపు సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

### –హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ కందుకూరి రాకేష్ ఆధ్వర్యంలో

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–**

బుధవారం పాఠశాలలో జరిగిన ఫేర్వెల్ పార్టీ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ కందుకూరి రాకేష్ విద్యార్థులకు అందజేశారు. 66 మంది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ తో పాటు ఇతర సామాగ్రి కలిగివున్న కిట్టును ప్రతి విద్యార్థికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు భయం లేకుండా ప్రశాంతత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఏడాది మొత్తం చదివినది,నేర్చుకున్నది ఒక పేపర్ పై ఉంచడమే పరీక్షా అని విద్యా సంవత్సరంలో మనం ఎంత బాగా నేర్చుకున్నామో, నేర్చుకున్న దాన్ని ఎంత బాగా పరీక్షలు రాశాము అనే దానిపై మన మార్కులు ఆధారపడి ఉంటాయని అన్నారు. మార్కులు మన చదువుకి కొలమానం తప్ప ప్రతిభకు కొలమానం కాదని మనం ఎంత ప్రతిభ కలిగి ఉంటే జీవితంలో అంత పైకి వస్తామని అన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే.శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరెంపుల ఉన్నత పాఠశాలలో.. ఘనంగా 9వ వార్షికోత్సవ వేడుకలు

## -రిటైర్డ్ ఉద్యోగి పప్పుల.రమాదేవి చే 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ





**మార్చి13,ఖమ్మం రూరల్ :** ఆరేంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయని రమా దేవి అధ్యక్షతన ఘనంగా వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు నాగశర్మ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో మంచిగా చదివి వారి భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని కోరారు. నిరంతర అభ్యసన, పట్టుదల,సాధించాలనే తపన ఉంటే ఎంతటి లక్ష్యాన్ని ఐనా సాధించ వచ్చునని తెలిపారు. అలాగే మంచి క్రమశిక్షణతో కూడిన విద్య నేటి యువతకు అవసరమని, విద్యతో పాటు తల్లి తండ్రుల పట్ల ప్రేమ అభిమానాలు పెద్దల యెడల గౌరవభావము పెంపొందించుకొని, సమాజాభివృద్ధికి,తద్వారా దేశ భవిష్యత్ ను నిర్దేశించే శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 10 వ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్థానిక రిటైర్డ్ ఉద్యోగస్తురాలు పప్పుల. రమాదేవి పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బండి.జగదీష్, చింతమల్ల. రవి,చింతమల్ల. పద్మ, ప్రగతిశీల తల్లితండ్రుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల.రమణ, మండల కో.ఆప్షన్ సభ్యులు దావూద్, రిటైర్డ్ ప్రదానోపాధ్యాయులు ప్రసాద్, మాజీ విద్యాకమిటీ ఛైర్మెన్ పుష్పలత, ఉపాద్యాయులు ఎ. సత్యనారాయణ, కామల,సీత సతీష్,మల్లయ్య,గణేష్,లు పాల్గొని విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెంపులలో ఆరెంపుల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు పాఠశాల వార్షికోత్సవం ప్రదానోపాధ్యాయురాలు శ్రీమతి.పద్మ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు, నాయకులు,పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయినిలు శ్రీలత, అంజలి,షాహిన్ లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలచే సభికులను ఆహ్లాదపరిచారు.

# ఘనంగా హాస్టల్ డే వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** నగరం లోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) నందు బుధవారం హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారిని నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు హాస్టళ్ళ ద్వారా అనేక సదుపాయాలు ఇస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలు లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. హాస్టల్ డే వేడుకను ఘనంగా నిర్వహించిన హాస్టల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఓ శ్రీలత, హెచ్ డబ్ల్యు ఓస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారిని విజయలక్ష్మి, ఝాన్సీ రాణి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం బ్రహ్మానంద రెడ్డి, వసతి గృహ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి,తుమ్మల



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు బుధవారం శంఖుస్థాపనలు చేశారు. రూ. 143.00 లక్షలతో పాత జిల్లా విద్యాధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించనున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనానికి, రూ. 2.80 కోట్ల వ్యయంతో పాత మునిసిపల్ కార్యాలయం వద్ద నిర్మించనున్న జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణాల పనులకు మంత్రులు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాల తో లైబ్రరరీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా చేసినట్లు ఆయన అన్నారు. సాగర్ లో నీళ్ళు లేనందున కర్నాటక నుంచి నీటి విడుదల కు సీఎం రేవంత్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఖమ్మం లో ప్రభుత్వ భూములు పరిరక్షణ కు అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పేదలకు అన్నదానం చేస్తున్న ఇస్కాన్ సంస్థ కు భూమి కేటాయింపు చేస్తామన్నారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూదాన్ భూములు స్వాధీనం చేసుకోవాలన్నారు. వెనుకబడిన కులాలు సమగ్ర అభివృద్ధి చెందాలనే కార్పొరేషన్ ల ఏర్పాటు చేశామన్నారు. భద్రాద్రి శ్రీ రామచంద్రుని ఆశీస్సులుతో నలభై ఏళ్లుగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం దక్కిందన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు కు అనుసంధానం చేసే లింక్ కెనాల్ కోసం వైరా రిజర్వాయర్ వద్ద శంకుస్థాపన చేస్తూన్నామన్నారు. రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ప్రజాపాలన ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకొని, దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారం ప్రజల గుమ్మాల వద్దకే అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యం పేదవారి కష్టాలు తీర్చడం, పేదవారికి అండగా వుండడమేనని అన్నారు. ప్రజలు కోరుకున్నవాన్ని, ఉద్యోగాలతో సహా ఇస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలలలోనే సుమారు 31 వేల ఉద్యోగాలు నియామకం చేశామన్నారు. టీఎస్ పిఎస్సి ద్వారా సుమారు 2 లక్షల ఉద్యోగాలు పేరుకుపోయి ఉన్నాయని, వాటిని యుద్ధప్రాతిపదికన గ్రూప్ 1 నుండి 4 వరకు అన్ని నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. మెగా డిఎస్సి ద్వారా 11062 ఉద్యోగాలు ప్రకటించామన్నారు. 2008 డీఎస్సిలో అర్హులైన నిరుద్యోగులందరికి ఉద్యోగాలిస్తామన్నారు. ఖమ్మం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ని కష్టాలు ఉన్న ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, గ్రంథాలయ కార్యదర్శి మంజు వాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

## -విలేకరుల సమావేశంలో అసంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి.



**సూర్య (మేజర్ న్యూస్)** రాష్ట్ర క్యాబినేట్ లో పద్మశాలి లకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు కు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలపడం పట్ల అసంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి హర్షం వ్యక్తం చేశారు.బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురళి మాట్లాడారు.పద్మశాలి కుల ప్రజలకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.రాష్ట్రంలో ఉన్న 16 కులాల కు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే నాలుగు గ్యారంటీలతో పాటుగా ఆయా కులాలకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసంఘం నాయకులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థినిని అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్** భారతీయ తపాలా శాఖా నిర్వహించిన ధాయ్ ఆకార్ లెటర్ రైటింగ్ కాంపెయిన్ లో భాగంగా ఎన్వొలెప్ లెటర్ విభాగంలో త్రివేణి పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని బి ఆరాధ్య ఖమ్మం సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొంది. ఇందుకుగాను విద్యార్థిని 25000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందుకున్నది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విద్యార్థినిని అభినందించారు. మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌద రి మాట్లాడుతూ ఇలాంటి ఇంకెన్నో విజయాలను అందుకోవాలని చిన్నారిని ఆశీర్వదించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజేతలైన విద్యార్థి ముందు ముందు మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల ఫోటోలకు పాలాభిషేకం

## – చేసిన మున్నూరు కాపు సంఘం నాయకులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మున్నూరుకాపు జిల్లా యువజన నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆద్వర్యంలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి తుమ్మల నాగేశ్వ ర్రావు ఫోటోలకు మున్నూరు కాపులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియచేశారు.మున్నూరుకాపులతోపాటు మిగిలిన బీసీ సోదరులందరికీ వారి వారి కార్పొరేషన్ ల ఏర్పాటు పై కాపు నాయకులు హర్ష్యం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఐ .ఎన్.టి.యు. సి నాయకులు గంగిశెట్టి శ్రీను , ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహ రావు,కార్పొరేటర్ రాపర్తి శరత్ ,మదూరి సైదారావు, సముద్రాల శ్రీను,రామకృష్ణ ,రమణ,విప్లవ్ కుమార్ శ్రీను,సత్యాల నాగేశ్వర్రావు,సునీల్, పాల్గొన్నారు